క్లుప్తంగా

13న ట్రంప్ దిష్టిబొమ్మ దహనం

నకిరేకల్ : భారత దేశ వస్తువులపై అమెరికాలో 50 శాతం టారీఫ్‌లు విధించాడాన్ని ఖండిస్తూ ఈనెల 13న అన్ని జిల్లా మండల, డివిజన్ కేంద్రాల్లో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, నరేంద్రమోదీ దిష్టిబొమ్మలను దహనం చేయాలని పిలుపు నిచ్చారు. అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా నాయకుడు గజ్జి రవి ఈమేరకు శనివారం ఒకప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

రేపు ఆల్బెండజోలు మాత్రల పంపిణీ

నకిరేకల్ : మండలంలోని ఓగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 11న మండలంలోని ఆల్బెండజోల్ మందులను పంపిణీ చేయనున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ యోగస్వీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, జూనియర్ కళాశాలల్లో పిల్లల నుంచి 19 ఏళ్ల వరకు అందరికీ ఆల్బెండజోల్ మాత్రలను వేయనున్నట్లు తెలిపారు.

ఆస్పత్రిలో అల్పాహారం

నకిరేకల్ : స్థానిక ఏరియా ఆస్పత్రిలో లయన్స్, నవ్య క్లబ్ ల ఆధ్వర్యంలో శనివారం అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఆయా క్లబ్‌ల అధ్యక్షుడు ఎస్.రమాదేవి, రేపాల సతీశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆ క్లబ్‌డిస్ట్రిక్ చైర్మన్లు ఎర్ర శంభులింగారెడ్డి, ఎస్.రాం మోహన్‌రావు, క్లబ్ ప్రతినిధులు ఎల్లపు రెడ్డి యాదగిరెడ్డి, సూర్యచంద్రరావు, పద్మజ, ప్రబాకర్‌రావు, వరకాంతం నారయణరెడ్డి, ఉప్పల సంతోష్, శివకోటి అంజనేయులు, బచ్చుపల్లి మునీందర్‌రావు పాల్గొన్నారు. .

యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



జెండా ఎగురవేస్తున్న మోహన్‌రెడ్డి

నల్లగొండ : యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మామిడి కార్తీక్, పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో అన్నదానం



అన్న దానం చేస్తున్న అర్చకులు

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని జగద్గురు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ప్రతి నెలా పౌర్ణమి, అమావాస్య రోజు దేవాలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవాలయ ప్రధాన అర్చకులు ఉత్తరపల్లి అనంతచార్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ అనువంశిక చైర్మన్ పెందోట సోమయ్య, స్వామి వారి మహా అన్న ప్రసాదం కార్యక్ర నిర్వహకుడు గడగోజు సత్య నారాయణచారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెర్రిపోతుల భరత్, గడ్డం సత్తయ్య, పుల్లెంల కృష్ణ, తదితరులు ఉన్నారు.

ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

కట్టంగూర్ : మండలంలోని ఈదులూరు గ్రామంలో కంఠమహేశ్వర సురమాంబదేవి ఆలయ ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని కంఠమహేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు గ్రామస్తులు జల బిందెలను తీసుకెళ్లి విగ్రహాలకు అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఐతగోని నారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షుడు గుడుగుంట్ల వెంకన్న, చింత వెంకటనర్సయ్య ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

కేతేపల్లి : మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ తీవ్రంగా గాయపడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మహబూబాద్ జిల్లా దంతాలపల్లి మండలం రేపోలి గ్రామానికి చెందిన బేతం సత్తమ్మ శనివారం కేతేపల్లికి వచ్చింది. బస్‌స్టేజీ వద్ద బస్సు దిగిన అనంతరం కాలినడకన రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కారు సత్తమ్మను ఢీకొట్టింది. ఈప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సత్తమ్మను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

రోగులకు 'పరీక్ష' కష్టాలు

జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో వార్డుల్లో ఉన్న పేషెంట్లకు ఎక్స్‌రేలు, స్కానింగ్, ఇతర పరీక్షలు చేయాలంటే వార్డు నుంచి అర కిలోమీటర్ దూరంలో ఉన్న రేడియాలజీ డిపార్ట్‌మెంట్ వరకు ఎండలో పేషెంట్‌ని స్ట్రక్చర్, వీల్‌చైర్‌పై, నడిపిస్తూ తీసుకెళ్లాలి. ప్రభుత్వ ఆస్పత్రి పాత భవనం కూల్చడంతో దూరంగా ఉన్న భవనంలో రేడియాలజీ డిపార్ట్‌మెంట్ ఏర్పాటు చేశారు. దీంతో పేషెంట్లు ఎండలో స్ట్రక్చర్‌పై, వీల్ చైర్లపై వార్డ్ బాయ్‌తో పాటు నెట్టుకుంటూ తీసుకొని పోయి రావాల్సిన పరిస్థితి ఏర్పడ్డది.

-సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నల్లగొండ



రేడియాలజీ విభాగానికి స్ట్రక్చర్ పై పేషెంట్‌ను తీసుకెళ్తున్న సిబ్బంది, కుటుంబ సభ్యులు



వార్డు నుంచి ఎక్స్ రే కోసం నడిపిస్తూ తండ్రిని తీసుకెళ్తున్న కూతురు



వీల్ చైర్‌లో పేషెంట్‌ను స్కానింగ్ కోసం తీసుకెళ్తున్న సిబ్బంది, కుటుంబ సభ్యులు



మరమ్మతులకు గురి కావడంతో మూలన పడ్డ మొబైల్ ఎక్స్ రే మిషన్

వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తుల ఆహ్వానం

కేతేపల్లి : వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను సబ్సిడీపై పొందేందుకు మండలంలోని రైతులు దరఖాస్తు చేసుకోవాలని కేతేపల్లి ఏఓ బి.పురుషోత్తం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీతో పాటు ఐదు ఎకరాల లోపు వ్యవసాయ భూమి గల రైతులకు, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ, ఇతరులకు 40శాతం సబ్సిడీపై పనిముట్లు అందజేయనున్నట్లు తెలిపారు. సబ్సిడీపై బ్యాటరీ, మ్యాన్యువల్ పంపులు, పవర్ స్ప్రేయర్లు, రొటోవేటర్లు, ఫర్టిలైజర్ డ్రిల్లర్, డిస్క్ హేరో, కల్టివేటర్, ఎంబీ ప్లవ్, బండ్‌ఫార్మర్, పవర్ టిల్లర్, స్ట్రాబేలర్ అందుబాటులో ఉన్నాయన్నారు. యాంత్రీకరణ పనిముట్లు అవసరమైన రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్, ట్రాక్టర్ పనిముట్ల కోసం ఆర్‌సీ జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోను దరఖాస్తుకు జత చేసి ఈనెల 13వ తేదీలోగా ఆయా గ్రామాల పరిధిలోని ఏఈఓలకు అందజేయాలని ఆయన సూచించారు.

నకిరేకల్ : వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 2025కి గాను రైతులకు సబ్సిడీపై యాంత్రీకరణ పనిముట్లకోసం, కొత్త వారికి రైతు బీమా కోసం దరఖాస్తులు చేసుకోవాలని నకిరేకల్ వ్యవసాయ డివిజన్ ఇన్‌చార్జ్ ఏడీఏ ఎండీ జానిమియా కోరారు. నకిరేకల్‌లోని తన కార్యలయంలో శనివారం వివరాలను వెల్లడించారు. ఆయా గ్రామాల్లోని ఎఈఓలకు దరఖాస్తులను అందించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు ఐదు ఎకరాలు లోపు ఉన్న జనరల్ రైతులు ,మహిళా రెతులకు 50శాతం, ఇతరులకు 40శాతం సబ్సిడీతో పనిముట్లు అందజేయనున్నట్లు వివరించారు.

సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

చిట్యాల : రైతులకు సబ్సిడీపై అందించే వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లకు కోసం ఈ నెల 13వ తేదీ లోపు రైతువేదిక కార్యాలయాలలో ఏఈఓలకు దరఖాస్తు చేసుకోవాలని చిట్యాల వ్యవసాయాధికారి పి.గిరిబాబు శని వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ రైతులకు, మహిళ రైతులకు, చిన్నసన్నకారు రైతులకు యాభై శాతం సబ్సిడీపై, ఇతరులకు నలభై శాతం సబ్సిడీపై పనిముట్లు అందజేయనున్నట్లు తెలిపారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

మర్రిగూడ : జూన్ 5వరకు నూతనంగా పట్టాదారు పాస్‌పుస్తకం వచ్చిన రైతులు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఏఓ సాహస్ శనివారం తెలిపారు. 18 నుంచి 59 ఏళ్లలోపు వారు మాత్రమే రైతుబీమాకు అర్హులని తెలిపారు. దరఖాస్తు ఫారంతోపాటు రైతు పట్టాదారు పాస్‌పుస్తకం, రైతు ఆధార్‌కార్డు, నామిని ఆధార్ జిరాక్స్‌లను మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో ఈనెల 13వరకు అందించాలని తెలిపారు.

పెన్షనర్లకు డీఆర్‌లు చెల్లించాలి



పెన్షనర్లను సన్మానిస్తున్న జిల్లా నాయకులు

నల్లగొండ టౌన్: పెన్షనర్లకు ఇవ్వాల్సిన డీఆర్‌లను చెల్లించాలని పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు జి వెంకట్ రెడ్డి కోరారు. శనివారం పెన్షనర్స్ భవన్‌లో గజవెల్లి సత్యం అధ్యక్షతన నిర్వహించిన మండల శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ నెలలో పుట్టిన రోజు జరుపుకుంటున్న 30మంది పెన్షనర్లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాద వాసుదేవ్, జిల్లా శ్రీశైలం, కె.రామలింగం, జిల్లా పుల్లయ్య, శేషారెడ్డి, నేలపట్ల రఘునాథం, ఎం గోపాల్ రెడ్డి, ఏం కేశవాచారి, ఎస్. రవి ప్రసాద్ రావు, బిక్షం, ఎస్. ఆంజనేయులు, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

స్నేహితుల మధ్య ఘర్షణ

- ఒకరికి గాయాలు

నకిరేకల్ : స్నేహితుడి పుట్టిన రోజు వేడుకల్లో ముగ్గురు స్నేహితులు ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో వీరిలో ఒకరికి తీవ్రగాయాలైన ఘటన నకిరేకల్‌లో శుక్రవారం అర్ధరాత్రి తరువాత చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నకిరేకల్‌లోని తాటికల్ రోడ్డులో కోండ మధు, వరుణ్, యశ్వంత్ లు ముగ్గురు స్నేహితులు. వీరు ముగ్గురు కలిసి మరో స్నేహితుడు పుట్టిన రోజు ఉండటంతో వారి వేడుకలకు వెళ్లారు . ఈ వేడుకల్లో ఆ ముగ్గురు స్నేహితులు మాటా మాటా పెరిగి ఘర్షణకు దిగారు. మద్యం మత్తులో ఉన్న వరుణ్, యశ్వంత్‌లు తన స్నేహితుడైన కొండ మధుపై బీరు సీసాతో దాడి చేసి గాయపరిచారు. ఈఘటనలో తీవ్రంగా గాయపడ్డ కొండ మధు ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ లచ్చిరెడ్డి తెలిపారు.

గురుకుల పాఠశాలకు ఫ్యాన్లు, లైట్లు అందజేత



జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలకు ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు అందజేస్తున్న నాయకులు

మునుగోడు : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సతీమణి లక్ష్మీ జన్మదినం సందర్భంగా నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి తన సొంత డబ్బులు రూ. 40వేలతో కొనగోలు చేసిన ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు మునుగోడులోని జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాల విద్యార్థులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థినులు, యువజన కాంగ్రెస్ నాయకులకు రాఖీలు కట్టారు. అంతకు ముందు యువజన నాయకులతో కలసి అంబేడ్కర్ చౌరస్తాలో భారీ కేక్ కట్‌చేసి పలువురికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్‌రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు అబ్బరబోయిన రాముయాదవ్, నాయకులు ఎం.డీ జానీ, జాల మణి, బెల్లి పూర్ణచందు, వెంకన్న, ముత్యాలు, సాగర్, గేగొర్రి, అంజనేలు, స్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం



పూర్తిగా దగ్ధమైన ఇంటి సామగ్రి

నార్కట్‌పల్లి : మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో విద్యుదాఘాతంతో పెంకుటిల్లు పూర్తిగా దగ్ధమైన ఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కోక నర్సింగ్‌రావు తన భార్య సునీతను ఉదయం నకిరేకల్ అస్పత్రికి తీసుకొని పోయాడు. సాయంత్రం ప్రమాదవశాత్తు ఇంటిలో మంటలు రావడంతో ఇరువురులు గమనించి చూసే సరికి విద్యుదాఘాతంతో మంటలు చెలరేగడంతో ఆ మంటలను ఆర్పేలోపు సామగ్రి పూర్తిగా దగ్ధమైంది. నర్సింగ్‌రావుకు సమాచారం తెలియజేశారు. నగదు ఇంటి సామగ్రి పూర్తిగా రూ.లక్షా 50వేల వరకు నష్టం కలిగినట్లు తెలిపారు.

ఘనంగా నూలు పూర్ణిమ వేడుకలు



కట్టంగూర్ : మండల కేంద్రంలో గాయత్రి హోమంలో పాల్గొన్న పద్మశాలీలు



నార్కట్‌పల్లి : అమ్మనబోలులో జంధ్యాధారణ మహోత్సవంలో పాల్గొన్న పద్మశాలీలు

నార్కట్‌పల్లి : నూలు పౌర్ణమి పురష్కరించుకొని మండలంలోని అమ్మనబోలులో శ్రీ గంగా భవాని ఆలయంలో, నెమ్మని గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో పద్మశాలీలు జంధ్యాధారణ మహోత్సవం, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాపోలు వెంకటేశ్వం, రాపోలు సంతోస్, పోచం వెంకటేశ్వర్లు, వనం మార్కండేయ, దేవలపెల్లి మల్లేశం, బోగ హరిప్రసాద్, నెమ్మాని గ్రామంలో కేమ పరమేశం, చిట్టిపోలు పాపయ్య, జానకిరాములు, భద్రయ్య, వెంకటేశం, దామెదర్, కోట నరేష్ ఉన్నారు.

కట్టంగూర్ : మండలకేంద్రంలోని శనివారం పట్టణ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో జంధ్య పూర్ణిమ (నూలు పుట్టిన రోజు) సందర్భంగా గాయత్రి హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి రామడుగు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో గణాధిపతి, భక్తమార్కండేయ స్వామి పూజ, గాయత్రీ హోమం ఘనంగా నిర్వహించారు. అనంతరం పద్మశాలీలు నూతన జంధ్యాలు ధరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు గోశిక అంజన్‌కుమార్, గంజి గంగయ్య, దీకొండ వెంకన్న, రాపోలు మల్లయ్య, గంజి వెంకటేశం, శాంతికుమార్, గంగయ్య, నల్ల పాండరి, ముశం ఉమేష్, పుల్లయ్య, కడవేరు మల్లిఖార్జున్, రాపోలు మల్లయ్య, వెంకటేశ్వర్లు, గోశిక ఉమాపతి ఉన్నారు.



చిట్యాల: నేరడలో యజ్ఞోపవీతధారణ చేసుకుంటున్న పద్మశాలీలు

యజ్ఞోపవీతధారణ కార్యక్రమం

చిట్యాల : మండలంలోని చిట్యాలలో శ్రీమార్కెండేయస్వామి పద్మశాలీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక శివాలయంలో, నేరడ గ్రామంలో శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయంలో శనివారం శ్రావణ పౌర్ణమి సందర్భంగా పద్మశాలీయులు యజ్ఞోపవీతధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పద్మశాలీయులంతా సామూహిక యజ్ఞోపవీతధారణను గాయత్రి మంత్రోచ్ఛరణలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పాండురంగాచార్యులు, పద్మశాలీ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

గట్టుప్పల్ మండల అభివృద్ధే లక్ష్యం



గట్టుప్పల్ : తేరట్‌పల్లిలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న జగన్నాథం

గట్టుప్పల్ : గట్టుప్పల్ మండలం అబివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ముందుకు సాగుతున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నామని జగన్నాథం అన్నారు. ఆయన మండలం పరిధిలోని తేరట్‌పల్లిలో తాజా మాజీ సర్పంచ్ వీరమళ్ల శ్రీశైలంతో కలిసి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.15లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మండలం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చలమళ్ల వెంకటరమణా రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గిరిశంకర్, బండారు శ్రీరాములు, ఇంద్రారెడ్డి, బెదరకోట శ్రీనివాసులు, బరిగెల లక్ష్మయ్య, ముత్తయ్య ఉన్నారు.

బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న పిట్టల శ్రీనివాస్

మర్రిగూడ : రాష్ట్రంలో బీసీలకు 42శాతం అమలు చేస్తామని చెబుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేస్తుందని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల రిజర్వేషన్లలో ముస్లింలను తొలగించాలన్నారు. బీసీలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పాత్లావత్ రాజేందర్‌నాయక్, నాయకులు పందుల రాములుగౌడ్, చాపల వెంకన్న, పగిళ్ల లింగస్వామి, కుక్కల వెంకటేష్, గ్యార గోపాల్, గ్యార యాదగిరి, మామిడి పరుశురాం, సిలువేరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాస కల్యాణం



వేణుగోపాలస్వామి ఆలయంలో మాస కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

నార్కట్‌పల్లి : మండలంలోని గోపాలయపల్లి గ్రామ సమీపంలోని శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం పౌర్ణమి సందర్భంగా ఆలయంలో మాస కల్యాణాన్ని దేవాలయ అర్చకులు వేద మంత్రాలతో ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కోమటి రెడ్డి మోహన్‌రెడ్డి, రాజేశ్వరిదేవి ఉన్నారు.

చెరువుగట్టులో..

నార్కట్ మండలంలోని చెరువుగట్టు గ్రామంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం పౌర్ణమి సందర్భంగా మాస కల్యాణాన్ని దేవాలయ ప్రధాన అర్చకుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, సురేశ్‌శర్మ, సతీష్‌శర్మ, శ్రీకాంత్‌లు కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

న్యాయం చేయాలని రాఖీ కట్టి వేడుకున్న మహిళ



కానిస్టేబుల్‌కు రాఖీ కట్టి న్యాయం చేయాలని కోరుతున్న మహిళ

నకిరేకల్ : మండలంలోని తాటికల్‌లో బాట పంచాయతీలో తన భర్తపై అకారణంగా దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఓ మహిళ నకిరేకల్‌లో పోలీస్ స్టేషన్‌లో శనివారం పోలీసులకు రాఖీలు కట్టి వేడుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని తాటికల్‌లో ముచ్చపోతుల వెంకన్న తన వ్యవసాయ భూమి దగ్గరకు వెళ్లే దారిలో గుంటలు పడడంతో మిగతా రైతులతో కలిసి మట్టి పోయిస్తున్నాడు. ఆ గ్రామానికి చెందిన మరొక రైతు అతడి కుటుంబ సభ్యులు వచ్చి వెంకన్నపై అకారణంగా దాడి చేశారు. ఈదాడిలో న్యాయం కోరుతూ వెంకన్న భార్య సరిత నకిరేకల్ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు ఇచ్చేందుకు వచ్చింది. సీఐ, ఎస్ఐలు అందుబాటులో లేక పోవడంతో స్టేషన్‌లో ఉన్న పోలీసు సిబ్బందికి రాఖీ కట్టి ఫిర్యాద చేసి న్యాయం చేయాలని వేడుకుంది.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



చిన్నారి తండ్రికి ఆర్థిక సాయం అందజేస్తున్న ప్రతినిధులు

నకిరేకల్ : రక్షా బంధన్ రోజున చిన్నారి వైద్యం కోసం పెద్ద మనస్సు చాటుకున్నారు నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు. జనగాం జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ మండలం ఇప్పగూడెంకు చెందిన దీకొండ ప్రభాకర్ అనూషల మూడేళ్ల చిన్నారి పాప ప్రణవి ఊపిరితిత్తుల న్యూమోనియా, హార్ట్ బాక్ట్ సమస్యతో బాధపడుతుంది. ఆ పాప హైదరాబాద్‌లోని ఎల్బీనగర్‌లోని అంకుర ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. వైద్యం కోసం డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకొని నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ సభ్యులు శనివారం ఆస్పత్రికి వెళ్లి చికిత్స కోసం రూ.22,200 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, కర్నాటి నరేష్, బట్టిపల్లి వెంకన్న, బొల్లేపల్లి నవీన్, బానోతు రవి లు ఉన్నారు.

ఘనంగా రక్షాబంధన్ వేడుక



నకిరేకల్ : మంత్రి వెంకట్‌రెడ్డికి రాఖీ కడుతున్న కౌన్సిలర్ గాజుల సుకన్య



మునుగోడు : ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి రాఖీ కడుతున్న సోదరీమణులు



నార్కట్‌పల్లి : అక్కతో రాఖీ కట్టించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



నకిరేకల్ : ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులకు రాఖీ కడుతున్న మార్కెట్, మున్సిపల్ చైర్ పర్సన్లు గుత్తా మంజుల, చౌగోని రజిత



నల్లగొండ టూటౌన్ : కంచర్ల సోదరులకు రాఖీలు కట్టిన సోదరీమణులు



నల్లగొండ టూటౌన్ : బీఆర్ఎస్ నేత చాడ కిషన్‌రెడ్డికి రాఖీ కడుతున్న సోదరి



నార్కట్‌పల్లి : ఎస్సీ గురుకుల కళాశాలలో ఎస్ఐకి రాఖీ కడుతున్న విద్యార్థినులు



నకిరేకల్ : దైద రవీందర్‌కు రాఖీ కడుతున్న మహిళలు



ఏపీ లింగోటంలో చెట్టుకు రాఖీ కడుతున్న టీచర్ మణిరాజ్